# బాల గోకులం



**సుశీల మనస్సు ఆనందంతో పుల కించి పోతుంది. ముచ్చటగా తను అలంకరించుకున్న బాలగోకులంలో ఎందరు బాలగోపాలురు. చిన్నికృష్ణుడు, చిట్టి కృష్ణుడు, బుల్లి కృష్ణుడు బుజ్జి కృష్ణుడు. పాపాయిలంతా చిన్నారి గోపికలు. వీళ్ళ ఆటపాటలతో ముద్దు మురిపాలతో ఆదివారం అంటే తనకు ఒకటే హడావిడి. కాళ్లకి గజ్జెలు, చిన్ని చిన్ని చీరెలు బుల్లి బుల్లి ధోవతీలు అన్నీ తనే కొంటుంది. పిల్లలంతా ఆ కాలనీలో ఓ పాతికమంది. అందరికీ తను సుశీలమ్మే.**

అమ్మ మీద అలిగినా అడిగింది నాన్న కొనివ్వలేదని. కోపం వచ్చినా టీచర్లు తిట్టినా కొట్టినా అన్నీ సుశీలమ్మతోనే చెప్పేసుకుంటారు. అందరికీ సర్దిచెప్పి పెద్దలంటే భయ భక్తులు, టీచర్లంటే గౌరవభావం కలిగేటట్టు కథ కథలుగా చెప్పి తనకు తెలియకుండానే పిల్లలకు చక్కని శిక్షణని స్తుంది. తమ పిల్లలు సుశీలమ్మ దగ్గర గడుపుతున్నారంటే ఆ తల్లిదండ్రులకు ఎంత నిశ్చింతో. అక్కడి నుండి వచ్చాక ఏ పాప బాబు అల్లరి చేయడం మంకుపట్టు పట్టడం మాట వినకపోవడం ఉండనే ఉండదు. కానీ సుశీలకు మాత్రం తొమ్మిది గంటలు దాటితే ఇల్లు చిన్నబోయి ఇంత ఆనందం చప్పున చల్లారిపోతుంది.

తక్షణమే ప్రత్యక్షమౌతాడు శేఖర్.

"ఏమిటి రాణీగారూ మీ వానరసైన్య మంతా ఒక్కసారిగా టాటా చెప్పేశారనా ఇలా కూర్చున్నారు?"

"మీరు మహారాజా పోజు పెట్టడం కోసం నన్ను రాణి అంటే అన్నారు నా బం గారు కొండల్ని మాత్రం వానరమూక అంటే నేనూరుకోను. ఆ పసివాళ్ళు గనక అమ్మా అంటూ నన్నల్లుకోకపోతే నేనేమై పోయేదాన్ని?" పొంగి రాబోతున్న దుఃఖాన్ని అణచుకుంటూ భార్య అనే సరికి–

"మరి నువ్వలా డల్‌గా ఉంటే నేనేం కావాలి. ఈ ధీనుడేమైపోవాలి?" ఆమె ఒళ్ళో తలపెట్టుకొని మారం చేస్తుంటాడు.

"ఈ రోజు మాత్రం ప్లీజ్ నన్నేకాంతంగా వది లేయండి" గదిలో లైటు వేసి అమాంతం భార్యను కౌగలించుకున్న శేఖర్‌ని విదిలించుకుంది సుశీల.

"నో నో నో అదేం కుదరదు. ఈ అమ్మ కరు ణించి ఈ బుజ్జాయికి కూడా పాలిచ్చి లాలించక పోతే గుక్కపట్టేస్తాడు" అంటూ ఆమెను మళ్ళీ అల్లు కున్నాడు.

"నన్నర్థం చేసుకోరు" అంటూ వెక్కి వెక్కి ఏడ్చేసింది.

**సత్యవాడ సోదరీమణులు**

"ఇదేంటి సుశీ? ఈ బేలతనం. పిల్లాజెల్లా బెడద మనకెలాగూ లేదు. ఇవన్నీ మనకెందు కంటే వినిపించుకోవు. ఏ సెలవు రోజొచ్చినా పిల్లలందర్నీ కూడగట్టి వాళ్ళే లోకమంటూ మైమరచిపోతావ్. నీకు అలాగే శాంతి దొరుకు తుందనుకుంటే ఎవరిళ్ళకు వాళ్ళు వెళ్ళిపోగానే ఇదిగో ఈ అవతారం. మనం అమ్మా నాన్నలం కానంత మాత్రాన నువ్విలా పిచ్చిపట్టినట్టు తయారవ్వాలా. మనసుకు స్థిమితత్వం ఉం డాలి. పొందలేని దాన్ని గురించి ఆలోచిస్తూ అనుభవించవలసిన సుఖ సంతోషాలు కాల దన్నుకోవడం అవివేకం కదా! నేనెప్పుడూ ఇలా నిలదీసి అడగలేదు కానీ, నీ చదువూ సంస్కా రం ఏమైపోయాయి. నువ్వు మాటిమాటికీ మూడ్ మార్చుకుంటుంటే నాకు చిరాకు పుట్టు కొస్తుంది" అనేసి విసురుగా బెడ్‌మీద వాలి పోయాడు.

ఈ విషయంలోనే వాళ్ళిద్దరి మధ్యా కలతలైనా, కలహాలైనా. సుశీల శేఖర్ల అన్యోన్య దాంపత్యంలో దురదృష్టం ఇది మాత్రమే. శేఖర్ తండ్రి కాలేనందుకు అట్టే మథనపడలేదు. ఆ మాటే పక్కన పెట్టేసి ఉషారుగా, ఉత్సాహంగా భార్య సరసన కాలం కరిగించాలనుకుంటాడు. ఇంచుమించు ఆ మొస్తరు భావాలే సుశీలవి కూడా.

పెళ్ళయి ఏడేళ్ళయినా కడుపు పండలేదనే దిగులు. అంతరంతరాలలో ఉన్నా ప్రతి జీవి తంలోనూ ఏదో ఒక వెలితి ఉంటుందిలే. తనను ప్రాణంకన్నా మిన్నగా చూసుకునే భర్త ఉన్నాడు. అది చాలదూ అని సరిపెట్టుకో గలదు. పెళ్ళయిన తొలి రోజుల్లో కన్నతల్లి కన్నా ఆప్యాయంగా చూసుకున్న అత్తగారు రెండేళ్ళు కాగానే వంశాకురాన్ని ఇవ్వలేదంటూ తన మీద ద్వేషం పెంచుకుంది, రాను రానూ ఆమె ధోరణి మారుతూ వచ్చింది. తన ఆంత ర్యాన్ని కొడుకు ముందు ఏమాత్రం బయటపడ నివ్వదు. కానీ ఇప్పుడు ఎంతకైనా తెగించేలా ఉంది. ఆ మధ్య ఆడపడుచూ భర్తా పిల్లలు అంతా కలిసి తిరుపతి వెళ్ళినప్పుడు తనతో అత్తయ్య ముభావంగా ఉండడం భరించలేక,

"ఏడు కొండలవాడికి మొక్కుకున్నా నత్తయ్యా! నాకేదో దివ్యానుభూతి కలిగింది. నేను తప్పక తల్లినవుతాననిపించింది. మిమ్మల్ని నానమ్మను చేస్తాను. వచ్చే ఏటికి మీ మనవడి తోనే మనమీ స్వామి సన్నిధికి వస్తాం" అంది. తనమాటింకా పూర్తయిందో లేదో చెంప చెళ్ళుమనిపించి,

"చాల్చాల్లేవే నీ కల్లబొల్లి కబుర్లు. నీ ముఖానికి దివ్యానుభూతి ఒకటే తక్కువ. ఏడేళ్ళు కాదుకదా ఏడేడు జన్మలకీ నువ్వు గొడ్రాలివే. నన్ను మభ్యపెట్టాలని చూడకు. అత్తాకోడళ్ళుగా మనం కలిసి తిరగడం ఇదే ఆఖరు. మనవడు నా ఒళ్ళోకి ఎలా వస్తాడో నాకు తెలుసు. నా కొడుకునెలా నా దారికి తెచ్చుకోవాలో అదీ నాకు తెలుసు."

తను దిమ్మెరపోయింది. అత్తగారింత కఠినాత్మురాలా, అంత అన్యాయంగా ఆలోచి స్తుందా. అంటే ఆవిడ ఉద్దేశ్యం తన కొడుక్కి రెండో పెళ్ళి చేస్తుందా? ఊహించుకుంటేనే ఉరేసుకు చావాలనిపిస్తోంది. ఆ సంఘటనతో సుశీల మనసు మరీ వికలమైపోయింది. జీవి తం ఏ మలుపు తిరుగుతుందో. క్షణక్షణం అదే భయం. అందుకే తట్టుకోలేకపోతోంది. అం దుకే ఈ రోజు శేఖర్ మనసు అతిగా నొప్పిం చింది. కళ్ళు తుడుచుకొని పాలు కాచి తీసు కొచ్చింది.

"సారీ శ్రీవారు. మీగడ తరగల్లాంటి మీ మనసుని గాయపరిచాను"

భార్య గొంతు వినేసరికి ఉలిక్కిపడి లేచి కూర్చున్నాడు. పాల గ్లాసు అందుకొని సుతారంగా ఆమె చేతిని ముద్దు పెట్టుకున్నాడు.

"తేనె సొనల్లాంటి నీ మాటలు, అప్సరస లాంటి నీ సౌందర్యం ఎలాంటి గాయాన్నైనా ఇట్టే మాయం చేసేస్తాయి. ఇదెంత" సగం తాగిన పాల గ్లాసు ఆమెకందించాడు.

సర్వం మరిచిపోయి భర్త ప్రేమలో కరిగి పోయింది. ఇక ఎప్పుడో జరగబోయేది ఆలో చించకూడదు. అత్తగారి అమానుషత్వాన్ని ఆ సమయం వచ్చినప్పుడు ఎదిరించే ఆత్మ స్థైర్యం తనకీ రావాలంతే. అలా నిర్ణయించు కొని ఆ రాత్రీ తొలిరాత్రిలానే గడిపింది.

తెలతెలవారుతుండగా వచ్చిన టెలిగ్రాం సంతకం చేసి తీసుకుని చదివిన సుశీల అదిరి పడింది. తన తల్లి అంటే పంచప్రాణాలు అయిన భర్త ఎలా తట్టుకోగలడు. కంపిస్తున్న మనసుతోనే విషయం భర్తకు చెప్పింది. పసిపిల్లాడులా భోరున ఏడ్చేశాడు శేఖర్. సుశీల ఓదార్చే ప్రయత్నం చేసే కొద్దీ అతని దుఃఖం రెట్టింపయింది. "అమ్మకు ఏమైనా అయితే నేను బ్రతకలేను సుశీ. ఈ ప్రపం చంలో నాకు అమ్మ తప్ప వేరేదీ లేదు. నీ ప్రేమే కాదు సాక్షాత్తూ ఆ జగన్మాతే వచ్చి నన్ను ఊర డించినా అమ్మలేని నేను మనిషిగా

## పుస్తకాలు

### ఎన్టీ ఆర్ పునరుత్థానం

రచన :
త్రిపురనేని మహారథి.
జయంతి పబ్లికేషన్స్‌వారి ప్రచురణ.

పేజీలు : 88 వెల: రూ.40/-

కాపీలకు : ఎస్.వి.కృష్ణ, 203, కంచి రెసిడెన్సీ 11-19, పి అండ్ టి కాలనీ, దిల్‌షుక్ నగర్, హైదరాబాద్ 500 060.




**వా**డి, వేడి, ఆవేదనలతో కూడిన అక్షర సత్యాలను మహారథి ఈ పుస్తకంలో పొందు పరిచారు. తెలుగువాడి ఆత్మగౌరవం పెంచిన యన్టీ ఆర్ పార్టీకి వెన్నుపోటు పొడిచిన సాక్షాత్తు ఆయన అల్లుడు చంద్రబాబు నాయుడు పాలనతో, రాష్ట్రంలో రామారావు గారు ప్రవేశపెట్టిన అభివృద్ధి కార్యాలు ఎలా కుంటుపడ్డాయో మహారథిగారు వివరిం చారు. అన్ని రంగాలలోనూ ఆత్మ న్యూనతా భావంతో దిగజారిన వెలుగు తేజాన్ని పునరుద్ధరించాలని, అన్న ఆశయాలను తిరిగి అమలుపర్చడం ద్వారా, ఆంధ్రజాతి వైభ వాన్ని పునరుద్ధరించాలని రచయిత అం టారు. పరిపాలనలా విధానంలోని అన్ని రంగాల గురించి, ముఖ్యంగా గిరిజన సంక్షేమం, గ్రామీణ రైతుల ఆర్థిక వ్యవస్థ, చేనేతరంగం, ఆంధ్రపై కేంద్రం కుట్ర, కాం గ్రెసు ప్రభుత్వం కర్రపెత్తనం గురించి సోదా హరణలతో వివరించారు రచయిత మహారథి.

"మనవాళ్ళు వఠి వెధవలోయ్" అన్నది నిజమా అనిపించేలా కళ్ళకు కనిపించేలా రాశారు మహారథి.

ఆత్మాభిమానం గల ఆంధ్రులు చదివి తీర వలసిన పుస్తకం ఇది. **- నారాయణ. జె.**

జీవించలేను. అమ్మ.. అమ్మ.. మా అమ్మకేమవు తుందో" అని తల్లడిల్లిపోతూనే ఉన్నాడు. "అత్తయ్యగార్కి ఏం కాదని ఏదో భయపడి సీరియస్ అని టెలిగ్రాం ఇచ్చి ఉంటారని" ఎన్నోవిధాలా నచ్చచెప్పి ప్రయాణం కట్టించే సరికి తలప్రాణం తోకకి వచ్చింది సుశీలకి.

ఇంటికి తాళం వేస్తుంటే సుడిగాలిలా రివ్వున వచ్చింది సుజాత. "సుశీ నువ్వెక్కడికి బయలుదేరుతున్నావ్? మా చిన్నికృష్ణుడు నీ దగ్గరికీ రాలేదన్నమాట" దుఃఖంతో సుజాత మాటలు తడబడుతున్నాయి.

"కిట్టయ్య నాక్కనిపించి రెండు రోజులైంది. నా మీద అలిగాడేమో అని నేననుకుంటుంటే ఇదేంటి సుజాత కిట్టయ్య ఏమైనట్టు ఆ గడుగ్గాయి బలరాముడితో కలిసి ఏ సర్కస్ చూడ్డానికో చెప్పకుండా చెక్కేశాడేమో. బల రామ్ చాలా పెంకివాడైపోతున్నాడు. ఇప్పు డిప్పుడే అబద్ధాలు కూడా నేర్చాడు. నీ కొడుక్కి అడిగినంత ఇచ్చేస్తావ్ మరి. వీడ్ని మచ్చిక చేసుకొని తన వెంట తిప్పుకొని ఆ కాస్తా వాడు ఖర్చు చేసుకుంటాడు. ఇలాంటి కథలు రెండు మూడు జరిగాయిలే మా బాలగోకులంలో. ఇద్దరూ ఇల్లు పట్టకుండా ఉద్యోగాలు చేసే తల్లిదండ్రులు మాత్రం ఈ పొరపాటు చేస్తున్నారు" అంది సుశీల.

"పొరపాటో నా గ్రహపాటో పిల్లలంతా ఇంటిపట్టునే ఉన్నారు. కనిపించకుండా పోయింది వీడే. ఆయనైతే ఊరంతా గాలిం చేస్తున్నారు. లేక లేక పుట్టిన నా చిట్టి తండ్రికి జరగరానిదేదైనా జరిగితే." సుజాత నోటికి చేయి అడ్డం పెట్టింది సుశీల.

"ఎప్పటికీ జరగదు. ఊరికే ఏడవకు. కాసేపట్లో వాడే క్షేమంగా తిరిగొస్తాడు" సుజాతకి ధైర్యం చెప్పి పంపేసింది.

రాత్రంతా బస్సు ప్రయాణం తరువాత ఓ నాలుగు గంటల సేపు ఎడ్ల బండిలో ప్రయాణం చేసి సొంతూరు చేరుకున్నారు. ఇంటి వాతావరణం ప్రశాంతంగానే ఉంది. శివయ్య పశువులశాల శుభ్రం చేస్తున్నాడు. ముందు వాకిట్లో పసుపు దంచుతూ సూరమ్మ సుబ్బమ్మ సువ్వి పాటలు పాడుతున్నారు.

"అమ్మో పట్నం జంట ఇలా వచ్చేసి నారేటి?" పాటాపి ఏక కంఠంతో అన్నారు.

ఇద్దరూ విస్తుపోయారు. "అమ్మెక్కడుంది" అని శేఖరంటే,

"మరి టెలిగ్రాం ఎవరిచ్చినట్టు?" అంది సుశీల.

"అంతా వివరంగా చెప్తానుగాని పదండి

## అక్షయ్‌కుమార్ అభిమానిని!



ఆట, అందంతో భారత్‌లో టెన్నిస్‌కి ఉత్తేజాన్ని కలిగిస్తున్న సానియామీర్జాకి హిందీ నటుడు అక్షయ్‌కుమారంటే వల్లమాలిన అభిమానమట! కొంచెం ఖాళీ దొరికినా మళ్ళీ మళ్ళీ అక్షయ్‌కుమార్ సినిమాలు చూస్తుందట! ఈ విషయం ఇటీవల అక్షయ్‌కుమార్‌ని కలిసినప్పుడు చెప్పడంతో ఆయన కూడా ఉబ్బితబ్బిబ్బయ్యాడు.

లోపలికి" స్నానం చేసి పంచె కుచ్చిళ్ళు పోసుకుంటూ ఆత్రంగా కొడుకు కోడల్ని తన వెంట లోపలికి తీసుకెళ్ళిపోయాడు కామయ్య.

తల్లి పన్నిన కుతంత్రానికి ఆమె పట్ల అప్పటివరకూ ఉన్న ప్రేమా, పూజ్యభావం పటాపంచలై ఆ స్థానంలో అసహ్యం, ఉక్రోషం నిండిపోయాయి. వీరావేశంతో ఊగిపోయాడు.

"నువ్వు నిజంగా మాతృమూర్తివా! దుష్టశక్తివా! అమానుషత్వం పశుత్వం ఉన్న మనుషులే సమాజానికి చీడపురుగులు. మూఢ నమ్మకాలతో ఇంతటి దారుణం మా చేత చేయించడానికి పాల్పడుతున్న నిన్ను రాక్షసనే అంటాను" తల్లి జుట్టుపట్టుకొని తనేం చేస్తు న్నాడో అతనికే తెలియని స్థితిలో తల గోడకేసి బాదబోయాడు. సుశీల వణికిపోతూ అత్తగార్ని భర్త చేతుల్లోంచి విడిపించింది.

"ఇంతకీ ఎక్కడ దాచారు నా కిట్టయ్యని. క్షేమంగానే ఉన్నాడా వాడు" కొడుకు కోడళ్ళ అంతర్యాన్ని అర్థం చేసుకున్న కామయ్య మానవత్వం మేల్కొంది. తక్షణం పసివాడ్ని ఎత్తుకొని వాళ్ళ మధ్యకొచ్చేశాడు.

"చూడు సుశీలమ్మ నన్ను వీళ్ళు కిడ్నాప్ చేశారు. నువ్వు రాకపోతే నన్ను చంపేసేవారమ్మా" అంటూ బల్లిలా సుశీలని అతుక్కుపోయాడు.

"చంపేసేవారా! క్రూరంగా నా చేతే నిన్ను చంపించేవారు" సుశీల భోరున ఏడుస్తూ కిట్టయ్యపై ముద్దుల వర్షం కురిపించింది.

"ఇంకొక్క క్షణం ఇక్కడుంటే కన్నతల్లిని చంపిన పాపం నా చేతుల మీదగానే జరగొచ్చు" అంటూ లేచి నాలుగంగల్లో రోడ్డుమీద కొచ్చేశాడు. పసివాడ్ని భుజాన వేసుకొని భర్త వెంట పరుగెత్తింది.

కళ్ళ ముందు జరుగుతున్నదేమిటో మన సుల్ని తాకేసరికి కామయ్య దంపతులు కొయ్యబారిపోయారు. నయానో భయానో నచ్చచెప్పి కోడలిచేత బలిపూజ చేయించేయవచ్చు అని గట్టిగా నమ్మింది రాములమ్మ. కొడుకు కోడళ్ళలో చదువూ సంస్కారం ఎంతున్నా కన్నవాళ్ళంటే పంచప్రాణాలు వాడికి. విడాకులు, రెండో పెళ్ళి అంటూ సుశీలనీమధ్య బెదిరించడం మొదలుపెట్టింది కదా! అత్తగార్కి ఎదురు తిరగదు. గుట్టుచప్పుడు కాకుండా స్వామీజీ చెప్పిన ప్రకారం అతని సమక్షంలోనే బలిపూజ జరిగి తీరుతుంది. స్వామీజీ దయతో తమ వంశమూ నిలబడుతుంది. కామయ్య అలాగే అనుకున్నాడు. ఆయాసంతో రొప్పుతూ మర్రి చెట్టు కింద నిలబడ్డాడు శేఖర్.

"కాస్త స్థిమితపడండి" అంటూ భర్త వెన్ను నిమిరింది సుశీల. అటుగా వస్తున్న సుబ్బమ్మ సూరమ్మలు పెనుభూతాల్లా కనిపించారు వాళ్ళిద్దరికీ.

"తొందరగా పారిపోదాం సుశీ" అంటూ వడిగా నడవడం ప్రారంభించాడు. అప్పటికే వాళ్ళని సమీపించిన సుబ్బమ్మ సుశీల చేయి పట్టుకుంది.

"ఎందుకు భయపడతారు బాబూ! మీరు ఎక్కడున్నారో సూసి ఇంట్లో సెప్పటానికి రాలేదు మేం" అంటూ శేఖర్ తల నిమిరింది సూరమ్మ. మా ఇల్లెట్టాగూ ఈ ఊరి సివరే. ఆడకి పోదాం. కాసేపు మాటాడి కాసింత బువ్వ తిని మీ ఊరెల్లిపోండి." సుశీల భుజం మీద పిల్లాడ్ని తను తీసుకొని ముందుకు సాగింది. అందరూ సుబ్బమ్మ వెంటే కదిలారు.

"మీబోటోళ్ళు మా కంటపడకపోతారా. ఇసయాలన్నీ సెప్పేసుకోకపోతావా అనుకునే వాళ్ళం బాబూ" అంటూ మాటల్లోకి దింపింది సూరమ్మ.

"ఇట్టాటి ఘోరాలు అడపాదడపా గుట్టుసప్పుడు కాకుండా సేసేత్తూనే ఉన్నారు. ఈ చుట్టుపక్కల ఊళ్ళకంతా ఓ సామీజీ తయారయ్యాడు. పిల్లలు పుట్టనివాళ్ళెవరైనా ఓ సక్కని బిడ్డని బలిత్తే సాలంట. ఈళ్ళ కడుపులు

పండిపోతాయంట. ఈళ్ళ వంశాలు నిలబడి పోతాయంట" సూరమ్మ మాటల్లో కసి.

సుబ్బమ్మ అందుకుంది. "పెద్దమనుసులుగా సెలామనైపోతున్న మీ అయ్యా అమ్మే మీ సేత ఇట్లా సేయిత్తారని కనుక్కోలేక పోయాం. ఏదో పూజుందంటూ సంబరంగా ఒక్కోపని సేత్తన్నాం. ఈ పసోడ్ని ఎట్టా తెచ్చారో ఏడ దాశారో అంతా మాయే. ఇట్లా పసోళ్ళ పానాలు తీసేత్తున్నారని పోలీసోళ్ళతో సెప్దామంటే అమ్మో రాచ్చసులు మమ్మల్ని బతక నిత్తారా అని భయం."

"ఎందుకే సుబ్బీ ఈళ్ళకి ఇవరించేసినం గదా. ఆ పనేదో ఈ బాబే సేత్తాడు. కదు బాబూ!" తన తల మీద భారమేదో దిగిపోయి నట్టు ఆశగా శేఖరం కళ్ళలోకి చూసింది సూరమ్మ.

"తప్పకుండా. ఇలాంటి ఘోరాలు తెలిసి కూడా పట్టనట్టుండగలమా" వాళ్ళు ప్రేమతో పెట్టిన అన్నం కూరలు పాయసం అన్నీ తింటూ అన్నాడు శేఖర్.

"నిజమే బాబూ! ఇంతా అంతా ఘోరమా! కితం పున్నమినాడైతే గుమ్మడిపళ్ళలాంటి బిడ్డల్ని ఏడనుంచి ఎత్తుకొచ్చిండ్రో నలుగుర్ని బలి ఇచ్చేసిండ్రు. ఏటికోపాలి ఈ పూజ జరుగుతాది. సేసేతులా పసోళ్ళ పానాలు తీసిన ఆ నలుగురిలో ఇద్దరు నీళ్ళొసుకున్నారు. ఇద్దరట్టాగే ఉన్నారు. నాకొళ్ళుమండి ఇదేంటి సామీజీ మరి మహిమ అంతన్నావ్ కదా! అని నిలేసినా. అదాల ఖర్మ అంటాడు. ఎన్నాళ్ళు బాబూ ఇతని ఆటలు సాగేది?" ఈ మూఢ నమ్మకాల పట్ల తనకున్న బాధను వెళ్ళగక్కింది సూరమ్మ. ఇలాంటివి ఇక జరగవని ఆ అమాయకురాలిద్దరికీ మరీ మరీ ధైర్యం చెప్పి బయలుదేరారు సుశీల శేఖర్.

"బాబు తమకు దొరికాడని వచ్చి విషయమంతా చెప్తామని తెల్లారేసరికి బాబు మీ ఇంట్లో ఉంటాడని" సుజాతకి టెలిగ్రాం ఇచ్చి మరీ బస్సెక్కారు.

ఇంట్లో ఎలా వచ్చి పడ్డారో తెలియని స్థితి. సుశీలని మంచంమ్మీద పడుకోపెట్టి,

"దరిద్రపు ప్రయాణం. అంతా నీ అనారోగ్యానికొచ్చింది. కాసిని పాలు కాచిస్తాను నెమ్మదిగా తాగు. ఈ లోపు నేను డాక్టర్ని తీసుకొస్తాను" తన నిమురుతూ అన్నాడు.

పాలు తాగిందో లేదో భళ్ళున వాంత యింది. రాత్రి నుంచీ ఇదే మోస్తరు. రెండడుగులు వేసి నోరు కడుక్కునే ప్రయత్నంలో కళ్ళు తిరిగి పడబోయింది. పొదివి పట్టుకొని మళ్ళీ మంచంమ్మీద పడుకోబెట్టాడు. కిట్టయ్యని తల్లి దండ్రులకు అప్పగించి వాళ్ళ సాయంతో సుశీలని హాస్పటల్కి తీసుకెళ్ళారు.

"మీవాళ్ళు మూర్ఖులని మన సుశీల రుజువుచేసింది శేఖర్గారూ!" సుశీల చేయి పట్టుకొని డాక్టర్ రూం నుండి బయటకొస్తూ సుజాత అంది.

"అంటే మన సుశీల"

"నువ్వే చెప్పవే మీ శ్రీవార్కి ఈ శుభవార్త" స్నేహితురాల్ని కౌగలించుకొని ముద్దుపెట్టుకొని అంది సుజాత.

"ఇప్పుడు ఇక్కడ ఎలా చెప్తుంది మీ నెచ్చెలి. ఏకాంతంలో ఈ ఆనందాన్ని పంచుకోవాలి వాళ్ళు."

"ఏమిటో రవిగారూ! కవిత్వం ఒలక బోస్తున్నారు. సుశీలని పసిపాపని చేసి ఈవిడ ముద్దులతో ముంచెత్తుతోంది. నాకంతా అయోమయంగా ఉంది.

"అయోమయం కాదు శేఖర్ అంతా ఆనందమయమే"

"అదే రవీ నాకు నమ్మశక్యం కాక ఉక్కిరిబిక్కిరి అవుతున్నాను"

"అవును శేఖర్. సుశీలనింక మీరు పసిపాపలా చూడాలి. తన బాలగోకులంలో బంగారు ఊయల కట్టబోతున్న తరుణం ఇది. జోజో లాలీ" అంటూ ఉయ్యాల ఊపుతూ సంబరంగా అంది సుజాత.

కోడలు నెల తప్పిందన్న విషయం రాములమ్మ కామయ్యలను సంభ్రమాశ్చర్యాలలో ముంచెత్తింది. తామిద్దరూ వెర్రి జానాలతో సమానంగా వివేకం కోల్పోయి ప్రవర్తించారు. మాయ సన్యాసి వలలో చిక్కుపడిపోతున్న అమాయకుల్ని ఆ కిరాతకాల నుంచి విడిపించాల్సింది పోయి తామే మైకంలో పడడం ఎంత నీచత్వం అనిపించుకుంటుంది. తమ పెద్దరికం వివేకం ఏమైపోయాయి. బలిపూజ పేరుతో కళ్ళముందే పసికూనల్ని ఘోరంగా నరికి పారేస్తుంటే ప్రతిఘటించవలసింది పోయి వంశాంకురం కోసం తామూ మూర్ఖంగానే ఆలోచించారు. వాళ్ళు వెనుతిరిగి వెళ్ళిపోయారు కనుక ఆ పాపం చుట్టుకోలేదు. తీవ్రమైన అలజడికి గురయ్యాయి ఆ దంపతుల మనస్సులు.

ఈ అకృత్యాన్ని రూపుమాపాలి. ఏ మారుమూల గ్రామాల్లోనూ ఈ మూఢనమ్మకాలు మిగిలి ఉండకూడదు. మోసాల ముసుగులో ఏవో భ్రమలు కల్పించి లేనిపోని మూఢ నమ్మకాలు కల్పించి వంచిస్తున్న ఇలాంటి స్వామీజీల, బాబాల ఆటలు సాగనివ్వకూడదు. ధనార్జనకోసం తమ పబ్బం గడుపుకోడం కోసం వీళ్ళు ఎంతకైనా తెగిస్తున్నారు. మంచి చెడు ఏది జరిగినా భగవత్ కృపేగాని ఈ బూటకపు సన్యాసులు చూపేవి సరైన మార్గాలు కావు. మూర్ఖపు విశ్వాసాలు, మూఢనమ్మకాలు వదిలిపెట్టండి అంటూ ఈ పిచ్చి జనాల్లో చైతన్యం కలిగించాలి. ఇకపై తమ శేషజీవితానికి అదే సార్థకత. తమ నిర్ణయం కొడుకు కోడలు ముందుంచారు.

తల్లిదండ్రులమౌతున్నాం అన్న ఆనందం కన్నా తమ తల్లిదండ్రుల వల్ల కొంతవరకైనా ఇటువంటి మూఢనమ్మకాలు సమసిపోతాయి. కొందరైనా కళ్ళు తెరచి మసలుకుంటారు అన్న సంతోషమే సుశీల శేఖర్ల మనసుల్ని ఆవరించింది. ←

